ప్రజాశక్తి
మంగళవారం 23 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ శరన్నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణం, పరిసర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టి, దేవస్థానం పరిసర ప్రాంతాలలో స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా 24 గంటలు సేవలను అందించే విధంగా ప్రణాళికలను రూపొం దించు కోవాలని సూచించారు. రంగనా యకులపేట ప్రాంతంలోని పినాకిని పార్క్ ను సందర్శించారు. పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.

రేషన్ బియ్యం మాఫియా..!

"ఇందు కలదు...ఇందు కలదు అనే సందేహం వలదు... ఎందెందు వెతికినా అందెందే కలదు" అనే చందంగా తయారైయింది పరిస్థితి. ఉచిత ఇసుక, గ్రావెల్, మద్యం, గంజాయి, వంటివి యథేచ్ఛగా సరఫరా అవుతానే ఉన్నాయి. ఎప్పటి నుంచో సాగుతోన్న పిడిఎస్ బియ్యం మాఫియా భారీగా బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సరిహద్దులు దాటిస్తోంది..నెల్లూరు కేంద్రంగా సాగుతోన్న ఈ మాఫియా జిల్లా అంతటా విస్తరించింది. తాజాగా ఆదివారం నెల్లూరు నగరంలో 1800 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యాన్ని, తరలిస్తున్న ఐదు లారీలను సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. ఆత్మకూరుకు చెందిన ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన కీచులాటతో ఒక వ్యక్తి సమాచారం ఇవ్వడంతో అధికారులు పట్టుకున్నారు. బియ్యాన్ని పరీక్షలకు పంపామని అధికారులు చెబుతున్నారు. అధికారపార్టీ నేతల చేయూతతోనే బియ్యం అక్రమ రావాణా సాగుతోందని ప్రచారం ఉంది.

- ఇద్దరి వ్యక్తుల కీచులాట
- ఐదు లారీల పిడిఎస్ బియ్యం పట్టివేత
- అధికారపార్టీ నేతల చేయూత
- సరిహద్దులు దాటిపోతోన్న పేదల బియ్యం

నెల్లూరు రూరల్ స్టేషన్‌లో పట్టుబడ్డ బియ్యం లారీలు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

పేదల రేషన్ బియ్యం మాఫియా చేతుల్లో పడి సరిహద్దులు దాటిపోతున్నాయి.. గత ప్రభుత్వంలోనూ, ఇప్పుడు అదే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారపార్టీ నేతల అండదండలతో జిల్లాలో పెద్ద ఎత్తున మాఫియా చెలరేగిపోతోంది. కందుకూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు దాదాపు జిల్లా అంతటా ఈ మాఫియా విస్తరించింది. రేషన్‌షాపులు, వ్యక్తుల నుంచి స్వీకరించిన బియ్యాన్ని అల్లీపురం, నవలాకులతోట, తదితర ప్రాంతాల్లోని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడ రీసైక్లింగ్ చేసిన తరువాత ప్యాకింగ్ మార్చేసి, 25 కేజీలు బస్తాలుగా మార్చు చేసి, చెన్నై, బెంగళూరుకు తరలిస్తున్నారు. ఇది నిత్యకృత్యంగా మారిపోయింది. సివిల్ సప్లై అధికారులు ఈ మాఫియా వైపు కన్నెత్తి చూడడం లేదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీకి కొమ్ముకాస్తున్నారు. కొందరి ప్రజా ప్రతినిధులకు మాఫియా నెలమాముళ్ల అందజేస్తుందనే ప్రచారం ఉంది. గతంలోనూ ఇది బయటపడింది. ప్రభుత్వం పిడిఎస్ బియ్యాన్ని సమారు రూ 45 కొనుగోలు చేస్తుంది. రేషన్ షాపుల ద్వారా కేజీ ఒక్క రూపాయికి పేదలకు అందజేస్తున్నారు. కొందరు పేదలు ఈ బియ్యాన్ని వినియోగిస్తున్నారు. మరికొందరు పక్కదారిపట్టిస్తున్నారు. కేజీ రూ 12 చొప్పున వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి, రైస్‌మిల్లుల్లో పాలిషింగ్ రీసైకింగ్ చేసి మళ్లీ కేజీ రూ 45 నుంచి రూ 50కి అమ్ముకొని పేడుతున్నారు.ప్రతి రోజు రాత్రి సమయాల్లో జాతీయ రహదారి మీదుగా సరిహద్దులు దాటిస్తున్నాయి. గతంలో పోలీసు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి పట్టుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో మాఫియా రెచ్చిపోతోంది.

1800 క్వింటాళ్లు బియ్యం పట్టివేత..

ఆదివారం రాత్రి 8 గంటలకు ఎవరో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఒ,. సిఎస్‌డిటి, ఎఫ్ఐ, విఆర్‌ఒలు నగరంలోని సుభాన్ నగర్ మూడో లైన్లో ఐదు లారీలను పట్టుకున్నారు. ఇందులో పిడిఎస్ బియ్యం ఉందనే అనుమానంతో అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెబుతున్నారు. వాస్తవంగా ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఆత్మకూరుకు చెందిన వ్యక్తి సమాచారం ఇవ్వడంతో సివిల్ సప్లై అదికారులు పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు రేషన్ బియ్యం మాఫీయా నడుపుతున్నారు. ఈ వ్యక్తుల మధ్య గొడవజరగడంతో అందులోని ఒక వ్యక్తి అధికారులకు సమాచారం ఇచ్చారని ప్రచారం సాగుతొంది. తర్జన భర్జన పడిన అదికారులు ఆదివారం రాత్రి నెల్లూరు రూలర్ పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. ఎపి26 టిఎఫ్ 1269 లారీలో 400 క్వింటాళ్లు, ఎపి39 టిడి 4347 లారీలో 500 , ఎపి 26 టిఎఫ్ 6399 లారీలో 300 , ఎపి 26 టికె 3159 లారీలో 300 , ఎపి39టిఎన్ 6957 లారీలో 300 అక్కడ నుంచి బియ్యం శాంపిల్స్ తీసుకొని పరీక్షల కోసం పంపినట్లు అధికారులు చెబుతున్నారు. ఇవి రేషన్ బియ్యమా, లేదా వ్యాపారమా బిల్లులు చేస్తూ సరిపోతొంది. అలా కాకుండా అదికారులు ఆలస్యం చేయడం పట్ల అనుమానం వ్యక్తమౌతొంది. అధికారపార్టీకి చెందిన నాయకులు ఒత్తిడితోనే సివిల్ సప్లై అధికారులు కేసును నిరుగార్చేలా చూస్తున్నారనే ప్రచారం సాగుతోంది. ఏం జరుగుతుందో చూడాలి.

బియ్యం పరీక్షల కోసం స్వీకరిస్తున్న సిబ్బంది

10 గంటల పని విధానం రద్దు చేయాలి

సిఐటియు ఆధ్వర్యాన నిరసనలు

ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు నగర నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన కార్మిక చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు బస్టాండ్ వద్ద కార్మికులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్ట సవరణ బిల్లు కారణంగా కార్మికులు యజమానులు కింద బానిసలుగా మారే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. బ్రిటిష్ వలస పాలకులను ఎదిరించి పోరాడి కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానం అమలు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని హితవుపలికారు. కార్మిక చట్టాలకు సవరణ చేసే ముందు కార్మికులు, కార్మిక సంఘాల నేతలతో ప్రభుత్వం చర్చించకపోవడం దుర్మార్గమన్నారు. ఎనిమిది గంటల పని పద్ధతులను కొనసాగించాలని అన్నారు. లేనిపక్షంలో కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర ఆఫీస్ బేరర్స్ కత్తి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, ఎస్ బాబురావు, ఏ. అశోక్, ఏ. కామాక్షి, జి కామాక్షమ్మ మూలం ప్రసాద్, మధు నగర కమిటీ సభ్యులు పి సూర్యనారాయణ, ఆవుల.¯ ఎంచలయ్య, ఎస్ అంకయ్య, మట్టిపాటి శ్రీనివాసులు, ఆర్ రవీంద్ర, గడ్డపు శ్రీనివాసులు, జమ్ముల శ్రీనివాసులు, రాజయ్య, ముసలయ్య, అర్జున్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ..

కార్మికుల హక్కులు కాలరాసే విధంగా రాష్ట్రంలో 10 గంటల పని విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడానికి నిరసిస్తూ సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వేదయపాలెం సెంటర్ నుండి నల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సుధాకర్, కే. పెంచల నరసయ్య మాట్లాడుతూ దాదాపు 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని కోసం పెద్ద ఎత్తున కార్మికులు ఉద్యమించి, అనేకమంది ప్రాణ త్యాగాల ఫలితంగా 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు. ఆ పోరాట స్ఫూర్తి కి, కార్మికుల హక్కులకు నేడు రాష్ట్రంలో విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్, కేవీ శివాజీ, పి. నరసింహారెడ్డి, కండే కోటేశ్వరరావు, దేశ మూర్తి, లవన్ కుమార్, ఎస్కే. ఖలీల్ , సుజాతమ్మ, పెంచలయ్య, అంకయ్య, చెన్నయ్య ఉన్నారు.

నెల్లూరు రూరల్లో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కార్మికులు ప్రాణాలు ఫణంగా పెట్టి సాధించుకున్న ఎని మిది గంటల పని విధానాన్ని కూటమి పభు త్వం కాలరాస్తోందని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ విమర్శించారు. కూటమి ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి , 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానించడాన్ని వ్యతిరేకిస్తూ తోటపల్లిగూడూరు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నరుకూరు సిఐటియు ఆఫీసునుంచి నరుకూరు సెంటర్ వ రకు నిరసన ర్యాలీ చేపట్టారు. దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు మాట్లాడుతూ కార్మికులు ప్రాణాలు పణంగాపెట్టి సాధించు కున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కూటమి ప్రభు త్వం కాలరాస్తోందని విమర్శించారు. ఆశా వర్కర్స్ యూనియన్ జి ల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ, హేమ, సీపీఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మధ్యాహ్న భోజన కార్మి కుల యూనియన్ మండల కార్యదర్శి శీనమ్మ, ఆటో వ ర్కర్స్ రఘు, భాష, శీను, బండి శౌరి, ఉండ్రాళ్ళ సీన య్య, వీరయ్య పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు మండలంలో..

జాయింట్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :కలెక్టర్ ఆదేశాలు జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా అభివద్ధికి పాటుపడతానని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. నూతన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు కలెక్టరేట్లోని వారి చాంబర్లో వేద పండితుల ఆశీర్వచనాలతో ఉదయం 10:20 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ పుష్పగుచ్ఛంతో ఆహ్వానం పలికి శుభాకాంక్షలు అందజేశారు. నూతన జెసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో జిల్లాలో తహసిల్దారుగా పనిచేసిన అనుభవం ఉందని, నిబంధన మేరకు పనిచేస్తూ, ఎటువంటి ఫైల్స్ పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామన్నారు. పరిపాలనాధికారి విజయ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ డబ్బాలు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో ఒకటో నెంబర్ సచివాలయం పరిధిలో పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో తడి-పొడి చెత్త సేకరణ కోసం ఇంటింటికి తిరిగి ప్లాస్టిక్ డబ్బాలు సోమవారం పంపిణీ చేశారు. స్థానిక బిసి కాలనీ రెడ్డిపాలెం గిరిజన సంఘం తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ డబ్బాలు అందజేశారు. పారిశుద్ధ కార్మికుల తోటి అన్నంగి చలపతి పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి -గుడ్లూరు : రామాయపట్నం పోర్టు పరిధిలో భూములు కోల్పోయిన మండలంలోని చేవూరు - రావూరికి చెందిన కొందరు రైతులు పోర్టు దాని అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం తీసుకున్న భూములకు సంబంధించి పరిహారం చెల్లించలేదని,రిహారం ఇప్పించాలని చేవూరు రావూరు గ్రామాలకు చెందిన రైతులు గుడ్లూరులో తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మంది అర్జీలు ఇచ్చినట్లు తహశీల్దార్ విజయ్ భాస్కర్ తెలిపారు.

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :వలేటివారిపాలెం ఎంపిడిఒ శంకర్రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సంతమాగులూరు పరిపాలనాధికారిగా పనిచేస్తూ పదోన్నతపై ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా వలేటివారిపాలెం ఎంపిడిఒగా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. శంకరరావును ప్రస్తుతం పిఓ నరేంద్ర దేవ్ యు ఆర్ డి నారాయణరావు తో పాటు కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

విద్యార్థులకు ఐడి కార్డులు

ప్రజాశక్తి - లింగసముద్రం :పాఠశాల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమని ఎంఇఒ -2 శివ కుమార్ అన్నారు. సోమ వారం మండలంలోని వెంగళాపురం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పూర్వ విద్యార్థి, గ్రామానికి చెందిన నారిబోయిన ముసలయ్య పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందించారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు ఐడి కార్డులను అందించిన నారిబోయిన ముసలయ్యని ఎంఈఓ-2 శివ కుమార్, లింగసముద్రం కాంప్లెక్స్ చైర్మన్ మాధవరావు, మొగిలిచర్ల , చినలాటిరిపి ప్రధానోపాధ్యాయులు కే.సూర్య ప్రకాశరావు, పూరిమిట్ల దామోదర్,గ్రామ పెద్దలు కలిసి సన్మానించారు వెంగళాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఎస్తేర్ రాణి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున ఆమెను పాఠశాల సిబ్బంది సన్మానించారు.

కంటి వైద్య శిబిరం

తోటపల్లిగూడూరు :మండలంలోని వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విద్యుత్ ఉత్ప త్తిదారు (ఐపిపి) ఎస్. ఈ. ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా ఆ ధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరిగింది.ఐ.ఎల్ ప్రతినిధులు వైద్య శిభిరంలో 150 మందికి పరీ క్షలు నిర్వహించారు. 30 మందికి ఆపరేషన్లు వసరమని గుర్తించారు.

'కాకాణి' పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గంలో నేడు జరిగే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని బుర్రా మధుసూదన యాదవ్ కోరారు.బుర్రా మధుసూదన్ యాదవ్ సోమవారం కందుకూరు వైసిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశ మయ్యారు. రామాయపట్నం ఓడరేవు పనులను కాకాణి పరిశీలిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

శరన్నవరాత్రులు ప్రారంభం

కందుకూరు : అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఎంతో వైభవంగా సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి అవతారంలో మొదటిరోజు అంకమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు.కొంజేటి రవికుమార్ బ్రదర్స్,చక్కా వెంకట కేశవరావు, ఇస్కాల మురళీకష్ణ,దుగ్గిని రమేష్,దాసరి కొండలరావు ఉభయ దాతలుగా వ్యవహరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : పోషణ మహా కార్యక్రమం చిన్న ఓగూరు అంగన్వాడీ సెంటర్ లో సూపెర్వైసోర్ యు ప్రభావతి, సీడీపీఓ ఉషారాణి ఆదేశాలు మేరకు సోమవారం నిర్వహించారు. సిటిఆర్ఐ న్యూట్రిషన్ సైన్టిస్ట్ బి నిహారిక, డబ్బు డబ్బు రమణమ్మ. మాలతీ. మాధవి. కళ్యాణి. ఎడబ్ల్యుహెచ్‌విజయ పాల్గొన్నారు. కందుకూరు ప్రాజెక్టు ఎ సెక్టార్ లోని బషీర్ కాలనీ 2అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ ఎస్కె షకీలా బేగం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

ప్రజా సమస్యలకు సత్వ పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారి విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపుతూ తక్షణమే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఆల సత్వం వహించరాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 524 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఎస్‌పి కార్యాలయంలో.. :నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 122 ఫిర్యాదులు స్వీకరించామని ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పట్ల అధికారులు అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. రూరల్ డిఎస్‌పి గట్టమనేని శ్రీనివాసరావు , కావలి డిఎస్‌పి శ్రీధర్ , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి , ఉమెన్ పోలీసు స్టేషన్ సిఐ సుబ్బారావు,ఎస్‌బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి , కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

కందుకూరు :కందుకూరు పురపాలకసంఘం కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా 07 ఆర్జీలు వచ్చినట్టు మునిసిపల్ కమీషనరు కె. అనుష తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమీషనరు కె. అనూష తెలిపారు. సమస్యలను 9177700267 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చన్నారు.



కందుకూరులో..

కుమారుడు గెంటేశాడయ్యా..

వృద్ధురాలి మొర ఆలకించిన కలెక్టర్

నెల్లూరు :తన కుమారుడు నమ్మించి ఇంటిని తన పేరుమీద రాయించుకోని ఇంటి నుంచి గెంటి వేశాడయ్యా.. అంటూ కలెక్టర్ హిమాన్షు శుక్ల ఎదుట ఓ తల్లి కన్నీటి పర్యంతమైంది. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కావలి కి చెందిన రమా జ్యోతి అనే వద్ధురాలు నడవలేని స్థితిలో కింద కూర్చొని ఉండగా అటుగా వెళుతున్న కలెక్టర్ గమనించి నేరుగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు ఇటీవల బదిలీపై విచ్చేసిన కలెక్టర్ మొట్టమొదటి సారిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాగా తన మొట్టమొదటి అర్జీని ఆ వృద్ధురాలి.. నుంచి స్వీకరించారు. ఆ వృద్దురాలి మనోవేదనను ఆలకించారు. ఆమె పెద్ద కొడుకు తనను మభ్యపెట్టి నివసిస్తున్న ఇంటిని తన పేరు మీద రాయించుకుని తను ఇంటి నుంచి వెళ్ళగొట్టాడంటూ వాపోయింది. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : మట్టి పాదం పుస్తకం రచయిత్రి జి. ఈశ్వరిభూషణంకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావటం అభినందనీయం అని ఎన్ జె. విద్యాసాగర్ అన్నారు.సోమవారం పూలే, అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దన్యాసి మాల్యాద్రి అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన భాస పత్రిక సంపాదకులు విద్యాసాగర్, పీసీ పల్లి ఎంఇఒలు జి. సంజీవి, ఆర్. శ్రీనివాసులు, కందుకూరు ఎంఇఒ మానేపల్లి నాగ కుమార్ శర్మ,కూనం సుబ్బారెడ్డి, కావలి ఎంఇఒ బండి గోవిందయ్య పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, గురజాడ అప్పారావు చిత్రపటాలకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ మారుమూల పల్లెటూరు శాఖవరం పేద కుటుంబంలో పుట్టి డా. బీ.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానంలో భోదించు అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమమంలో ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దిన మట్టిలో ఆణి ముత్యం ఈశ్వరిభూషణంని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు వెతుక్కుంటూ రావటం చాలా అభినందనీయమన్నారు. కందుకూరు ఎంఈఓ మానేపల్లి నాగకుమార్ శర్మ మాట్లాడుతూ ఈశ్వరి భూషణం వత్తి పట్ల అంకితభావంతో పని చేస్తూ సాహిత్యంలో రాణిస్తున్నారని కొనియాడారు..పిసీ పల్లి సంజీవి మాట్లాడుతూ పేద పిల్లల చదువులు కోసం ఎంతోమంది దాతల సహకారంతో ప్రోత్సహించడం కోసం ఈశ్వరీభూషణం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఇంకా ఎంఈఓ ఆర్. శ్రీనివాసులు, కావలి ఎంఈఓ బండి గోవిందయ్య ఈశ్వరీభూషణం సేవలను కొనియాడారు. పూలే,అంబేద్కర్ ఆలోచన వేదిక నాయకులు మద్దిరాల మాధవరావు. ఎం.బుద్ధకోటి ,గడ్డం వెంకట్రావు, డి. చార్వాక , ఉపాధ్యాయులు కరేటి వెంకటేశ్వర్లు, శ్యామ్ పాల్గొని అభినందనలు తెలియజేశారు.అనంతరం ఈశ్వరి భూషణం దంపతులను సన్మానించారు.

ఇల్లు అమ్మేశారు..!

కలెక్టర్‌కు మహిళ ఫిర్యాదు

తోటపల్లిగూడూరు :వైసిపికి ఓటేశారన్న కక్షతో తెలుగు తమ్ముళ్లు ఓ మహిళ ఇంటిని ఆక్రమించి అమ్మేశారు. బాధి తురాలు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కో దూరు పంచాయతీ వెంకటేశ్వరపాలెం గ్రామానికి చెంది న కోడూరు బుజ్జమ్మ అనే మహిళకు చెందిన ఇంటిని తెలుగు తమ్ముళ్లు అక్రమించారు. కోడూరు బిట్ -2 1005, 1006 సర్వే నంబర్లలోని 12 అంకణాల ఇం టి నివేశన స్థలాన్ని ఆర్.సీ.బి 1683/2016 ప్రకారం ప్ర భుత్వం బుజ్జమ్మకు మంజూరు చేసింది. ప్రభుత్వం తనకు మంజూరు చేసిన స్థలంలో బుజమ్మ ప క్కా ఇంటిని నిర్మించుకొని చాలా కాలంగా నివాసముంటోంది. గత ఎన్నికలలో వైసిపికి ఓటు వేసిందన్న కక్షతో స్థానిక తెలుగు తమ్ముళ్లు బుజ్జమ్మపై దౌర్జన్యానికి పాల్పడడమే కాకుం డా, ఆమెను బలవంతంగా ఇంటి నుంచి బయటకు గెం టేసి అమ్మేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని బాధితు రాలు బుజ్జమ్మకలెక్టర్ దష్టికి తీసుకెళ్ళింది. తన కు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు.

ఆక్రమించి అమ్మేసిన ఇల్లు ఇదే..

'జిఎస్‌టి 2.0'పై అవగాహన

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అమలు చేస్తున్న జిఎస్‌టి 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందని నెల్లూరు జిల్లా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జిఎస్‌టి 2.0 నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో కేతంరెడ్డి వినోద్ రెడ్డి నగరంలోని ములుమూడి బస్టాండ్ సెంటర్లో స్థానిక ప్రజలకు, చిరు వ్యాపారులకు, దుకాణ దారులకు అవగాహన కల్పించారు.. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి , ఎంపి రెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ జీఎస్టీ సంస్కరణల అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు.

ఎన్‌సిసి క్యాడెట్లు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణ పరిధిలోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల వారి శ్రీ వివేకా డిగ్రీ కళాశాలలో 34(ఎ)బియన్ ఎన్‌సిసివారి ఆధ్వర్యంలో 187 బి క్యాప్ యూనిట్‌లో మొదటి సంవత్సరం ఎన్‌సిసి క్యాడేట్స్ ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన 34 (ఎ)బిఎన్ ఎన్‌సిసి హవాల్దార్ ఇంద్రజిత్ సింగ్, సుబేదార్ సుధీర్ లు కలిసి విద్యార్థిని విద్యార్థులకు శారీరక, మానసిక వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో బాలురను 16 మందిని, బాలికలను 15 మందిని మొత్తం 31 మందిని ఎంపిక చేశారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఇంచార్జిలు శ్రీనివాసరావు, సుబ్బారావు,ఎన్‌సిసి ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, ఎఒ వెంకట్రావు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ నిబంధనల ప్రకారం దసరా సెలవులు ఇవ్వకుండా నిర్వహిస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి పిడిఎస్‌యు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎస్‌కె షారూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ స్కూల్స్ నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులకు పండుగ సెలవు దినాల్లో కూడా సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడి గురి చేస్తున్నారన్నారు. పిడిఎస్‌యు నగర అధ్యక్షుడు కే ఆశిర్ నగర కార్యదర్శి ఎస్‌కె అన్వర్ మస్తాన్ నగర ఉపాధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'బుర్రా'కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అనుబంధ విభాగాలలో వివిధ పదవులు పొందిన జిల్లా నాయకులు సోమవారం ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను వైసిపి కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విడుదలైన వైసిపి అనుబంధ విభాగాల జిల్లా వివిధ హోదాల్లో పదవులు పొందిన నాయకులు జిల్లా ఇంటలెక్చువల్ కార్యనిర్వాహ సభ్యులు చక్కా సింగయ్య, జిల్లా ఆర్టిఐ కార్యనిర్వాహన సభ్యులు తాటికొండ వెంకట్రావు, జిల్లా రైతు విభాగం వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతురావు,జిల్లా వికలాంగుల సెక్రటరీ మల్లిబోయిన శివకష్ణలు మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిసి కృతజ్ఞతులు తెలిపారు.

గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వ గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు గిరిజన సంక్షేమం కోసం పాటుపడింది తెలుగుదేశం పార్టీయే..అన్నారు. గిరిజన బిడ్డల కోసం ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపింది టిడిపినే అన్నారు. నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ గిరిజనులకు యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.



శాసన సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి

అన్నదాతలను ఆదుకోండి..!

రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పండించిన పంట కొనుగోలు చేయాలని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరింది. సోమవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. గత రబీ సీజన్ లో ధాన్యం సేకరించిన 24 గంటలలో హమాలీ కూలీలతో సహా చెల్లించి అన్నదాతలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో వరి రైతులను ఆదుకునేలా ఆదేశించాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపు కారణంగా రాష్టంలో జలాశయాలు కళ కళ లాడుతున్నాయన్నారు. కోవూరు నియోజకవర్గ రైతాంగానికి వరి పంటే ఆధారమన్నారు. పుష్కలంగా నీటి వసతి వున్న కారణంగా రైతులు వరి పంట వేశారని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు చొరవ తీసుకొని వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం ఆదేశించాలని కోరారు.

'గురజాడ' జయంతి వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి : గురజాడ అప్పారావు జయంతి వారోత్సవాల సందర్భంగా సోమవారం కావలిపట్టణం ఎస్.బి.ఐ. పక్కన కళ్యాణ మండపంలో తెలుగు ధ్యానపీఠం ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలతో అభిషేకించి స్మరించుకున్నారు. కార్యక్రమంలో తెలుగు ధ్యానపీఠం అధ్యక్షులు డాక్టర్ జిల్లా శ్రీనివాసులు, లోక్ అదాలత్ సభ్యులు మాల కొండారెడ్డి పాల్గొన్నారు. మాలకొండారెడ్డి మాట్లాడుతూ సమసమాజ వైతాళికుడు తెలుగుసాహిత్య వేగుచుక్క గురజాడ అప్పారావు తెలుగు నేలపై జన్మించడం తెలుగు వారు చేసుకున్న పుణ్యమన్నారు. కార్యక్రమంలో రాపూరి సుబ్బారావు, మహిళలు మొదలైన వారు పాల్గొన్నారు.

జాతీయ రహదారులు ప్రమాదాలకు నిలయం

ప్రజాశక్తి-కోవూరు : నెల్లూరు జిల్లా పరిధిలోని జాతీయ రహదారులు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారాయని, ప్రతిరోజు ప్రాణనష్టం జరుగుతూనే ఉన్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి విమర్శించారు. కోవూరులో తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "జిల్లాలో రహదారి భద్రతా మండలి ఉన్నా అది కేవలం పేరుకే పరిమితమైందని, ప్రమాదాల నివారణలో ఎటువంటి ఫలితాలు కనిపించడం లేదని" అన్నారు. జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్, ఎస్పీలు వెంటనే జిల్లా రహదారి భద్రతా మండలిని సమావేశపరచి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రమాద బాధితులకు 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నగదు రహిత ఉచిత వైద్యం పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు.

'గీతాంజలి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు : నెల్లూరు జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (జిఐఎస్‌టి) మెకానికల్ విభాగం విద్యార్థులు కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన ఆయిల్ పొల్యూషన్ సెమినార్ అండ్ వర్క్‌షాప్‌లో తమ ప్రతిభను చాటారు. 11వ తేదీ నుంచి రెండు రోజులపాటు ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు రూపొందించిన డిస్పర్షన్ ఆయిల్ స్కిమ్మర్, పాలిథిలిన్ వ్యర్థాల ట్రీట్మెంట్ ప్రాజెక్టులు ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపికయ్యాయి. కళాశాల ఎన్‌సిసి ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.మురళీ కృష్ణ "ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ ఆయిల్ పొల్యూషన్ యూజింగ్ బూమ్స్ అండ్ స్కిమ్మర్" అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చి నిపుణుల ప్రశంసలు అందుకున్నారు. కృష్ణపట్నం పోర్ట్ కమాండెంట్ అజితకుమార్, డిప్యూటీ కమాండెంట్ అండ్ మెరైన్ హెడ్ హర్షిత్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మశ్రీ విద్యార్థులను అభినందించారు.

యువకుడి ప్రాణం కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-కోవూరు : 112 కాల్ ద్వారా సమాచారం అందిన వెంటనే సమయోచితంగా స్పందించిన కోవూరు పోలీసులు ఒక యువకుడి ప్రాణాన్ని రక్షించారు. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం ఉదయం సుమారు 8.20 గంటల సమయంలో నెల్లూరు బి.వి.నగర్‌కు చెందిన కాస స్వరూపా తన తమ్ముడు కందల వంశీ శ్రీనివాసులు (26) మానసిక ఆవేదనలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడతాడేమోనని 112 నంబరుకు సమాచారం ఇచ్చింది. వంశీ తన అక్కకు ఫోన్ చేసి, "తను చనిపోతున్నానని, అమ్మా నాన్నలను చూసుకోమని" చెప్పి ఫోన్ కట్ చేశాడు. వెంటనే కోవూరు సిఐ వి.సుధాకర్ రెడ్డి నేతృత్వంలోని పోలీసులు వంశీ ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేసి, అతడు రామన్నపాలెం రైల్వే ట్రాక్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సిబ్బందిని అక్కడికి పంపించి అతడిని కాపాడి, తిరిగి అతని అక్క స్వరూపాకు అప్పగించారు. పోలీసుల ఈ సమయోచిత చర్యపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలోని ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎంఇఒ బండి గోవిందయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 22వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు దసరా సందర్భంగా సెలవులు ప్రకటించిందని ఈ దసరా సెలవుల్లో ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం క్లాసుల పేరుతో స్కూళ్లను నడిపితే ఆ స్కూల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా కావలి పట్టణంలోని ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం కచ్చితంగా పాటించాలని తెలిపారు.

రమేష్ నాయుడు పదవిపై హర్షం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడుకి ఎపి ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 14 మందిని నియమించింది. ఈ మేరకు ఎఎస్ పేట మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడుకి డైరెక్టర్ పదవి దక్కడంతో పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ

మెప్మా మార్కెట్‌ను ఆదరించండి..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పొదుపు మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది తయారుచేసే ఉత్పత్తులను కొనుగోలు చేసి వారి జీవనోపాధికి సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని బెజవాడ గోపాల్ రెడ్డి పార్క్ సెంటర్‌లో సోమవారం మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటు చేయగా ఆమె పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా మార్కెట్ ప్రతినెలా పొదుపు మహిళలు తయారు చేసే ఉత్పత్తులను మార్కెట్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు మెప్మా మార్కెట్లో ఏర్పాటుచేసిన వస్తువులను కొనడం ద్వారా నగదు ఆదా కావడమే కాకుండా నాణ్యమైన వస్తువులు పొందవచ్చున్నారు. అనంతరం ఐ బి అంకయ్య మాట్లాడుతూ పొదుపు మహిళలు వ్యక్తిగత రుణాలు కావాలనుకున్న వారు ఎల్‌హెచ్ సెల్లో అప్లై చేసుకోవాలన్నారు. సంఘంలో ఎటువంటి సమస్యలు ఉన్న సిఎంఎం, సిఒల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లారెడ్డి, సిఒ నర్మదా, మహేంద్ర, ఆర్‌పిలు పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ముసునూరు బ్రహ్మంగారి గుడి ప్రాంత నివాసి కొల్లిబోయిన దేవమణి (32) అనేవ్యక్తి తప్పతాగి, తుమ్మలపెంట బీచ్ నుండి వస్తూ, మోటార్ సైకిల్ మీదనుండి ఆదివారం మన్నంగి దిన్నె రోడ్డుపై పడి గాయపడి, అదే కారణంగా చికిత్స పొందుతూ, కావలి ఏరియా ఆసుపత్రిలో మతి చెందాడు. మృతుడి తల్లీ కొల్లిబోయిన లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్.ఐ. తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడు తన స్నేహితులతో కలిసి, ఆదివారం తుమ్మలపెంట బీచ్‌కు వెళ్లి తప్పతాగారు. తిరిగివస్తుండగా మన్నంగి దిన్నె వద్ద ద్విచక్రవాహనం మీద నుండి పడి గాయపడ్డాడు. అతనిని స్నేహితులు ఇంటికి చేర్చారు. సోమవారం తెల్లావారుజామున 5.30 గంటలకు అతనికి గురక వస్తుండగా కావలి ఏరియా ఆసుపత్రికి తీసుకు వచ్చారు. డాక్టర్లు పరిశీలించి, అప్పటికే దేవమణి మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-తోటపల్లి గూడూరు

మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య

మండలంలోని పాపిరెడ్డిపాలెంలోని ప్రభుత్వ మిగులు భూమిలో పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పేర్కొన్నారు. మండల మహాసభను వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఉండ్రాల శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు హాజరై మాట్లాడారు. మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలోని ప్రభుత్వ మిగులు భూమి 12 ఎకరాలలో సమీపంలోని గ్రామాల్లోని నిరుపేద పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చి హక్కులు కల్పించాలని కోరారు. ఆదేవిధంగా ఉపాధి హామీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయాలని 200 రోజులు పని కల్పించాలని రూ.600 కనీస కూలి ఇవ్వాలని కోరారు. వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోయి వ్యవసాయ కూలీలకు పనులు దొరక్క వ్యవసాయేతర పనులకు పట్టణాలకు వలసలుగా వెళ్తున్నారని వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం వ్యకాసం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉండ్రాల శ్రీనివాసులు, కార్యదర్శిగా పచ్చ మధు, 13 మందితో మండల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, బండిశౌరి కొండయ్య, మోచర్ల రాధయ్య, రవణమ్మ, సౌజన్య, చిన్నబ్బాయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిసి చేతివాటం..

- సంఘబంధం రుణాలు స్వాహా

ప్రజాశక్తి-జలదంకి

గతంలో ఉన్న సిసి చేతివాటంతో సంఘ బంధం సభ్యుల రుణాలు స్వాహా అయిన వైనం జలదంకి మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. మొత్తం 8లక్షల 99వేల రూపాయలు నిధులు గోల్‌మాల్ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకు సంబంధించి లీగల్ కోఆర్డినేటర్లు సోమవారం విచారణ చేపట్టారు అందులో రూ.6,90,000 సిసి స్వాహా చేసినట్లు నిగ్గు తేల్చారు. జలదంకి, అన్నవరం, దాసర అగ్రహారం సంఘ బంధాల్లోని నిధులను వేరే సంఘ బంధాలకు ట్రాన్స్‌ఫర్ చేయించి ఆ నిధులను సిసి స్వాహా చేసినట్లు విచారణలో వెల్లడైంది. రుణాలు పొందిన సంఘ బంధం గ్రూపు నుంచి రికవరీలు రాకపోవడంతో ఆ విషయం వెలుగులోకి వచ్చింది. అన్నవరంలోని రెండవ సంఘ బంధం ఎస్‌టి కాలనీ సభ్యుల రికవరీలు చెల్లించకపోవడంతో సంబంధిత అధికారులు వారిని నిలదీశారు. మీరు చెప్పినంత మొత్తంలో తమకు రుణాలు అందలేదంటూ ఎస్‌టి కాలనీవాసులు గగ్గోలు పెట్టారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు పొదుపు అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో లీగల్ కోఆర్డినేటర్లు విచారణ చేపట్టగా నిధులు పక్కదారి పట్టించిన సిసి స్వాహా చేసినట్లు వెల్లడైంది. అన్నవరం రెండవ సంఘ బంధం నుండి రూ.2 లక్షల 45వేలు అన్నవరం కు చెందిన మూడో సంఘ బంధంకు మళ్లించి వారి నుండి ఆ నిధులను సిసి తీసుకున్నట్లు సంఘ సభ్యులు విచారణ అధికారులకు తెలియజేశారు. ఈ తరహాలోనే దాసర అగ్రహారం, జలదంకికి చెందిన పలు సంఘ బంధాల్లోని నిధులను ఇతర గ్రూపుల్లోకి తరలించి స్వాహా చేసినట్లు వెల్లడైంది. సంఘ బంధాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులను సిసి మభ్యపెట్టి నిధులను స్వాహా చేసినట్లు వెల్లడైంది. మొత్తం 8లక్షల 99వేల నిధులు దుర్వినియోగ మైనట్లు ఆరోపణలు రాగా, అందులో రూ.2లక్షల 19వేలు ఆయా సంఘ బంధాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు తీసుకొని సభ్యులకు పంపిణీ చేసినట్లు వెల్లడైంది. మిగిలిన రూ.6లక్షల 90వేలను సిసికి మొత్తం చెల్లించినట్లు విచారణలో సభ్యులు బాహాటంగా అంగీకరించారు. విచారణలో లీగల్ కోఆర్డినేటర్లు ఎన్.లక్ష్మీ నరసయ్య, ఎం.మాలకొండయ్య, పి.రమణయ్యలు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న పొదుపు మహిళలు

విఒఎ నియామకంలో రాజకీయాలా..

- మండిపడుతున్న పొదుపు గ్రూపుల సభ్యులు

ప్రజాశక్తి-ముత్తుకూరు

విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ నియామకంలో రాజకీయాలు ముడి పెడతారా అంటూ దొరువుల పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ సంఘ బంధం సభ్యులు వెలుగు అధికారులను నిలదీశారు. సోమవారం సుమారు 50 మంది పొదుపు గ్రూపు సభ్యులు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఏకాభిప్రాయం లేకుండా పొదుపు సభ్యుల నుండి బెదిరింపు సంతకాలు తీసుకున్నారని ఆరోపించారు. ఆ శాఖ ఉన్నతాధికారులు, సిసి, స్థానిక కొంతమంది అధికార పార్టీ నాయకులు ప్రమేయం ఉందని సంఘ సభ్యులు విమర్శలు చేశారు. పొదుపు సంఘాల మార్గదర్శకాలను తుంగలో తొక్కినట్లు మహిళలు గంటసేపు నిరసన చేశారు. పొదుపు మహిళలు చేసిన ఆందోళనకు అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. అన్ని సంఘాల పొదుపు గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయంతో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ నియామకం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రోడ్డు వేయాలని గిరిజనుల ఆవేదన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

తమ గ్రామానికి రోడ్డు వేయాలని మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు పరిధిలోని అనంతరాయుని యేని (గిరిజన కాలనీ) వాసులు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట గిరిజన కుటుంబాలు విద్యార్థులతో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. వీరి సమస్యను తెలుసుకున్న దళిత నాయకుడు ప్రముఖ న్యాయవాది నందా ఓబులేసు వీరికి మద్దతుగా నిలిచారు. వారితో ధర్నాలో కూర్చొని నినాదాలు చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గత 100 సంవత్సరాలుగా అనంతరాయినియేని గ్రామంలో గిరిజన కుటుంబాలు నివసిస్తున్నామని తెలిపారు. సుమారు 80 కుటుంబాలు ఆత్మకూరు పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. అయితే ఆ గ్రామానికి ఒకవైపు చెరువు, మరోవైపు గాని పొలాలు ఉన్నవని, అయితే ఆత్మకూరు రావాలన్నా.. పోవాలన్నా.. రోడ్డు మార్గం సరిగా లేదన్నారు. చినుకు పడితే చాలు అక్కడికి ఆటోలు రావు.. ఇతర ఏ వాహనాలు రావు.. అని తెలిపారు. ఎవరికైనా జబ్బు చేస్తే హాస్పిటల్‌కు పోవాలన్నా నానా అగచాట్లు పడాల్సి వస్తుందన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయని ఎందరో అధికారులు మారుతున్నారన్నారు. రోడ్డు లేక అవస్థలు ఎదుర్కొంటున్నామని, ఒక స్కూలు, ఒక అంగన్‌వాడీ స్కూల్ కూడా ఉందన్నారు. అయితే అంగన్‌వాడీకి పౌష్టికాహారం పంపిణీ చేసే వాహనం కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నా పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. అంతర్గత మురుగు కాలువలు లేవు ఇప్పటికే శ్మశాన వాటిక లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా నందా ఓబులేసు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయినా గిరిజన బతుకులు మార లేదని, వారికి అంతర్గత మురుగు కాలువలు లేవని, శ్మశాన వాటిక లేదన్నారు. ఆత్మకూరు పట్టణం నుండి అనంతరాయునియేని రావాలన్నా పోవాలన్నా చినుకు పడితే ఆ రోడ్డు మార్గాన నడిచే పరిస్థితి లేదని తెలిపారు. అక్కడ పాఠశాలలకు టీచర్ రాడని, అంగన్‌వాడీ కేంద్రానికి పౌష్టికాహారం రాదని తెలిపారు. ఎవరికైనా ఎమర్జెన్సీగా ఆరోగ్యం బాగోలేక పోతే హాస్పిటల్‌కు పోవాలన్నా అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను గిరిజనలు ఎదుర్కొంటున్న అధికారులు పట్టించు కోవడం శోచనీయమన్నారు. కమిషనర్ గంగా ప్రసాద్ దానికి సంబంధించి రూ.53కోట్లు నెల్లూరు నుడాకు పంపించామని వాళ్లు ఒక కోటి రూపాయలు శాంక్షన్ చేశారని అవి వీళ్ళకి సరిపోవనే ఉద్దేశంతో తాము వేరే వార్డులకు కేటాయించామని తెలిపారు. ఎమర్జెన్సీ కింద అనంతరాయినియేని గిరిజన గ్రామానికి రోడ్డు వేసి దారి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే శ్మశాన వాటిక తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. 2003 నుండి సబ్‌ప్లాన్ చట్టం అమలులోకి వచ్చింది కానీ ఆ నిధులు ఏమవుతున్నాయో కాని గిరిజన కేటాయించడం లేదన్నారు. ఏదేమైనా గిరిజనులకు కేటాయించిన నిధులు వాళ్లకే కేటాయించాలని కోరారు. కార్యక్రమం లో అనంతరాయన యేని గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మ వెలసియున్న ఎఎస్‌పేట గ్రామంలో డబుల్ రోడ్డుగా ఉండాల్సిన ఆర్‌అండ్‌బి రోడ్డు, సింగిల్ రోడ్డుగా మారి అటువైపు ఇటువైపు ఇసుక దిబ్బలు ఏర్పడి, అంతేకాకుండా కంప చెట్లు సైతం రోడ్డుకు విస్తరించి ఉన్నాయని, అటువైపు వెళ్లే వాహనాలకు ఇబ్బందికరంగా మారి ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని, స్కూల్‌కు వెళ్లే పిల్లల సైతం పడిపోతున్నారని, ప్రజాశక్తి పేపర్లో ప్రతి ప్రచురితమైన వార్తకు ఎట్టకేలకు ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. సోమవారం మధ్యాహ్నం జెసిబిని ఏర్పాటు చేసి, ఆ కంప చెట్లను ఇసుకను సుమారు అర కిలోమీటర్ దూరం, రోడ్డు విస్తరణ పనులు చేశారు. ఈ మేరకు దర్గాకు వచ్చే భక్తులు, గ్రామస్తులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

న్యాయవాది శ్రీనివాసులు మృతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

న్యాయవాది చింతగుంట శ్రీనివాసులు అకాల మరణంపై పలువురు న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎపి బిసి అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క సీనయ్య సాగర్, న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకట రమణయ్య, జొన్నాడ విజయ్‌కుమార్ మాట్లాడారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడ్డారని తెలిపారు. ఆయన అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి కల్మషం లేని వ్యక్తి ఆయనని తెలిపారు. ఆప్యాయంగా పలకరిస్తూ కోర్టులో సాటి న్యాయవాదులతో కలిసి మెలిసి ఉండేవాడని గుర్తు చేశారు.

రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారి

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని ధనలక్ష్మి సీడ్స్, వెంకటేశ్వర పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారి పి.వేణుగోపాల్ రావు తనిఖీ చేశారు. ఈ దుకాణాలలో ఎరువుల అమ్మటానికి కావలసిన ఫారం ఓ ధ్రువపత్రాలు లేనందున ప్రస్తుతం ఉన్న ఒక లక్ష రూపాయల విలువ గల ఎరువులను అమ్మకాలను నిలుపుదల చేస్తూ మండల వ్యవసాయ అధికారి ఎస్.కవిత ద్వారా ఆదేశాలు జారీ చేశారు. వారివెంట పోలీస్ ఇన్‌స్పెక్టర్ షేక్ సుభాని ఉన్నారు.

ఆలయ భూములను రిజిస్ట్రేషన్ చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీలోని చెన్నకేశవ ఆలయ మాన్యం భూములను రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని మాజీ బోగోలు పంచాయతీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు ప్యాట్రిక్ పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా చెన్నకేశవ స్వామి గుడి రిజిస్ట్రేషన్ కానీ భూములపై సోమవారం సీనియర్ టిడిపి నాయకులు దేవరాల తిరుపతి, పాట్రిక్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డికి అర్జీని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40, 50యేళ్ల క్రితం బోగోలు చెన్నకేశ గుడి మాన్యంలో సర్వే నెంబర్ 196లో ఆరు ఎకరాల 54 సెంట్లు భూమిని వేలం ద్వారా కొనుగోలు చేశారని, కొనుగోలు చేసిన భూములకు 2018 సంవత్సరం వరకు రిజిస్ట్రేషన్లు జరిగినాయని, 2019 సంవత్సరం నుండి రిజిస్ట్రేషన్‌ను ఆ భూములు ఆపేశారని తెలిపారు. అప్పుడు కొనుగోలు చేసిన కొంతమంది రిజిస్ట్రేషన్‌లో చేయించుకోలేదని, వారు పేదలు ఇళ్ల స్థలాలను అమ్ముకోవాలన్న వారి పిల్లలకు పెళ్లిళ్ల చేయాలన్న చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఆ భూములకు రిజిస్టర్లు అయ్యే విధంగా ప్రభుత్వం ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొల్లు రవీంద్రబాబు, మెతుకు వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో రైతులకు సోమవారం 2025-26 పంట కాలనికి సంబంధించి పొగాకు పంట నియంత్రణ ఆవశ్యకతపై వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2025-26పంట కాలానికి పొగాకు బోర్డు ఒక బ్యారెన్‌కు 2.90హెక్టార్లు (7.25ఎకరాలు), 3665 కిలోలు పండించడానికి అనుమతిచామని, ప్రతి రైతు పొగాకు బోర్డు ఇచ్చిన పరిమితిలోనే పొగాకు సాగు చేయాలని తెలియజేశారు. గత మూడు సంవత్సరాలుగా పొగాకు ధరలు బాగా ఉండడంతో పొగాకు పంట అనుమతి ఇచ్చిన దానికన్నా ఎక్కువగా పండిస్తున్నారని, అలాగే ఖర్చులు కూడా బాగా పెంచుకున్నారని, ఎక్కువ పొగాకు వేయడం వల్ల సకాలంలో ఆకు రెల్చక పోవడం వల్ల నాణ్యమైన పొగాకు పండించలేక పోయారన్నారు. పొగాకు బోర్డు ఇచ్చిన పరిమితి మేరకే పొగాకు సాగు చేసి మంచి నాణ్యమైన పొగాకును పండించాలని అప్పుడే రైతులకు మంచి లాభాలు వస్తాయన్నారు. పొగాకు ఎక్కువ పండించటం వల్ల డిమాండ్ తగ్గి సరైన ధర రాకపోవచ్చని, బ్యారెన్, పొలాలను ఎక్కువ ధరలకు కౌలుకు తీస్కోకుండా అన్ని ఖర్చులు తగ్గించుకోవాలని తెలియజేశారు. పొగాకు నారును వాణిజ్య సరళిలో పండించుకునే రైతులు తప్పకుండ పొగాకు బోర్డు అనుమతి తీసుకోవాలని, బ్యారెన్ లైసెన్స్ ఉన్న రైతులకు మాత్రమే నారు అమ్మాలని తెలియచేశారు. కార్యక్రమంలో ఐటిసి మేనేజర్ విజయ్, జిపిఐ మేనేజర్ హుమా యున్, పొగాకు బోర్డు ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ్ జగన్నాధన్, రైతులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు లక్ష్మీప్రణతి ఎంపిక

ప్రజాశక్తి-కావలి

ఆగస్టు 29, 30, 31 తేదీల్లో ప్రకాశం జిల్లా చేవూరులో జరిగిన సీనియర్ బాలికల పురుషుల అంతర్ జిల్లాల పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున రాష్ట్ర జట్టుకు కే.లక్ష్మీ ప్రణతి శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. లక్ష్మీ ప్రణతికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.డి.అల్తాఫ్, కరస్పాండెంట్ కోట సురేంద్ర రెడ్డి, కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, అభినందనలు తెలియజేశారు. కె.లక్ష్మీ ప్రణతి సెప్టెంబరు 17 నుండి 23 వరకు చేవూరులోనే జరిగే కోచింగ్ క్యాంపునకు అటెండ్ అవుతుంది. 24వ తేదీ నుండి తమిళనాడులోని దిండిగల్‌లో జరిగే జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అల్తాఫ్, కరస్పాండెంట్ కోట సురేంద్ర రెడ్డి తెలియజేశారు.

శరన్నవరాత్రులు ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలో వెలసి ఉన్న శ్రీ కోదండ ప్రధాన స్వామి దేవస్థానంలో సోమవారం నుండి శరన్నవరాత్రులు ప్రారంభించారు. శరన్న వరాత్రులు దుర్గాదేవిని ప్రతిష్ఠ చేసి భవాని దీక్ష చేపట్టి 11 రోజులు అమ్మవారికి స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని గురు స్వామి లేళ్ళపల్లి వెంకట కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గురుస్వామి, వారి శిష్య బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

'స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్'

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి లో స్వస్థ నారి స్వస్థిక్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ ఆదేశానుశారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జతృత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, పిల్లలు శ్రేయస్సు కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఈ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మహిళలు పలు వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ చేసుకోవచ్చన్నారు. మహిళలు ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవలు అందించి వారి కుటుంబాలను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అదేవిధంగా మహిళలు ఆరోగ్య కేంద్రాల్లో పలు సేవలు పొందవచ్చున్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జగన్, కృపావరం ఎంఎల్ హెచ్ పి.కవిత, ఆశాలు, 104 సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : స్వస్థ నారీ స్వస్థక్ పరివార్ అభియాన్ కార్యక్రమం బోగోలు మండలం పరిధిలోని తాళ్ళూరు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా సోమవారం కోరుపల్లి ప్రాథమిక వైద్య కేంద్రం అధికారి డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి 115 మందికి మందులు పంపిణీ చేసినట్లు, గర్భిణులకు పౌష్టికాహారం అందించామని, నోటి కేన్సర్, గర్భాశయ కేన్సర్, గుండె సంబంధిత వ్యాధులకి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. రక్తదానం, అవయవ దానం గురించి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో నాగులవరం వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ లక్కాకుల మాధవరావు, ఇండ్ల.శ్రీనివాసులు, పులి.సుబ్బారావు, జయరామయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుప్రజ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ అస్మా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింత గర్భిణులకు అంగన్‌వాడీలో ఉన్న పిల్లలకు, మహిళాలకు అందరికీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేస్తారని, ఈ కార్యక్రమంలో ఎక్కువగా గర్భిణులను గుర్తించి వారికి రక్తహీనత ఉంటే వారికి ఐరన్ టాబ్లెట్ సరఫరా చేయడం, తగు సూచనలు సలహాలు ఇచ్చామన్నారు. ప్రతినెలా 9వ తేదీన పిఎంఎస్‌ఎంఎస్ ప్రోగ్రాంకు వెళ్లి డాక్టర్‌తో పరీక్షలు చేయించుకోమని అవగాహన కలిగించడం అలాగే పౌష్టికాహారం గురించి మనకు తెలియజేసి అంగన్‌వాడీ వాళ్ళు ఇచ్చే పౌష్టికాహారాలన్నీ గర్భిణులు బాలింతల మాత్రం తీసుకోవాలని ఎందుకంటే గర్భిణులకు అదనపు ఆహారం కావాలి బిడ్డ పెరుగుదలకు బిడ్డ ఆరోగ్యంగా ఉండేదానికి పౌష్టికాహారం కావాలని తెలియజేసాము అలాగే బాలింతలకు కూడా పిల్లలకు నాణ్యమైన పాలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే సుగర్, బిపి ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మాత్రలు సరఫరా చేశారు. కార్యక్రమంలో సిడిపిఒ సునీలత, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, 9వ వార్డ్ కౌన్సిలర్ రమాదేవి, యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ రజాక్, సూపర్‌వైజర్ ఎస్.సుధాకర్, యు.పార్వతి, హెల్త్‌అసిస్టెంట్, ఎఎన్‌ఎంలు, యుపిహెచ్‌సి సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

అరుణను జైలుకు తరలిస్తున్న దృశ్యం

గిరిజనులను మోసగించిన కేసులో నిడిగుంట అరుణ

ప్రజాశక్తి-కోవూరు

గిరిజనులకు ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బులు వసూలు చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణను కోవూరు పోలీసులు విచారించి, అనంతరం నెల్లూరు జైలుకు తరలించారు. కోవూరు పంచాయతీ పరిధిలోని నాగలకట్ట కాలనీలో నివసిస్తున్న 21 గిరిజన కుటుంబాల వద్ద నుండి ఇళ్ల పట్టాల పేరుతో డబ్బులు తీసుకున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు దర్యాప్తు జరిపారు. కోర్టు అనుమతితో అరుణను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి సమగ్రంగా విచారణ చేపట్టారు. విచారణ అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, నిందితురాలను నెల్లూరు జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

డాక్టర్ లేక అవస్థలు..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలో ఉన్న పశువైద్యశాలలో ఉన్న డాక్టరు తహ అన్సారి ట్రాన్స్‌ఫర్ అయిపోయి సొంత జిల్లా గుంటూరుకు వెళ్లిపోవడంతో, ఎఎస్‌పేటలోని పశువైద్యశాలలో డాక్టర్ లేక నానా అవస్థలు పడుతున్నామని, హాస్పిటల్కు ఇంటికి తిరగలేక ఇబ్బంది పడుతున్నామని, రైతులు పత్రిక ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఆ హాస్పిటల్లోని సిబ్బందిని ఫోన్ లైన్లో సంప్రదించగా.. రాజవోలు, ఎఎస్‌పేట, చిరమణ గ్రామాలకు సంబంధించి ఒకే డాక్టరు ఉన్నారని, మండలంలోని మూడింటికి కలిపి డాక్టర్ ఐ.ప్రభాకర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గమనించి, రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని, సకాలంలో రైతులందరికీ అందుబాటులో ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వైద్య కళాశాలలను ప్రయివేటుకు ఇవ్వొద్దు..

ప్రజాశక్తి-కావలి

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు వ్యక్తులకు అప్పాజెప్పొద్దని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం కావలి పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయం వద్ద, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ గతప్రభుత్వం రూ.8వేల కోట్లతో ప్రభుత్వ వైద్యకళాశాలలను నిర్మిస్తే, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎకరా భూమి రూ.1000 లెక్కన లీజుకు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని వ్యాఖ్యానించారు. 17 వైద్య కళాశాలల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు సంబంధించి 7వేల సీట్లు సంవత్సరానికి వస్తుంటే, బడుగు వర్గాల నోరు కొట్టి, కోటిరూపాయిల చొప్పున ఒక్కొక్కటి ప్రయివేటు యాజమాన్యాలకు అమ్ముకోవడానికి



ప్రయత్నించడం ప్రయివేటు వ్యక్తులకు దోపిడీకి ప్రయివేటు కళాశాలలను ఇవ్వడం దోపిడీకి సుగమం చేయడమే అన్నారు. 7వేల సీట్లు ఎస్‌సి, ఎస్‌టిలకు వచ్చే వాటిని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయివేటు యాజామాన్యానికి అప్పగించి దోపిడీకి ప్రయత్నిస్తుందన్నారు. వైద్య విద్య బడుగు వర్గాలకు లేకుండా చేయడమేనన్నారు. కార్యక్రమంలో బాపట్ల సత్యవతమ్మ, యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జరుగుమల్లి విజయరత్నం, ఎంఆర్‌పిఎస్ నాయకులు చౌటూరి.లక్ష్మయ్య, జెడ్డా వాసు, ముక్కు మోహన్‌రావు, లక్ష్మి నర్సు, పాల్గొన్నారు.